
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
5
జయశంకర్ భూపాలపల్లి
ములుగు
శుక్రవారం 27 సెప్టెంబరు 2024



మిల్లర్ల దొంగాట!

- వానాకాలం, యాసంగిలో 2.48లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ పెండింగ్
- ఎఫ్‌సీఐకి బియ్యం ఇవ్వకుండా మిల్లర్ల కుంటిసాకులు
- మిల్లుల్లోనే మూడు సీజన్లకు సంబంధించిన ధాన్యం
- రేషన్ బియ్యాన్ని సీఎంఆర్‌గా మార్చేందుకు కొందరి యత్నాలు
- మిల్లుల్లో అక్రమాలపై విజిలెన్స్ దాడులు.. యజమానులపై క్రిమినల్ కేసులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

ఓరుగల్లు మిల్లుల్లో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వలు పేరుకుపోతున్నాయి. నిర్దేశిత గడువులోపు సీఎంఆర్ ఇవ్వకుండా ఎఫ్‌సీఐ, పౌరసరఫరాల శాఖతో మిల్లర్లు దొంగాట ఆడుతున్నారు. 2023-24లో వానాకాలం, యాసంగిలతో పాటు 2022-23 యాసంగి పంటలకు సంబంధించిన సీఎంఆర్ లక్ష్యాలను మిల్లర్లు పూర్తి చేయటం లేదు. ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లింగ్ కోసం ఇస్తే, మిల్లర్లు అడ్డదారిలో అక్రమ వ్యాపారం చేస్తున్నారు. పీడీఎస్ బియ్యాన్ని వివిధ రూపాల్లో సేకరించి తిరిగి ఎఫ్‌సీఐ, పౌరసరఫరాల శాఖకు మిల్లర్లు అప్పగిస్తున్నారు. రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని అంటగడుతూ మిల్లర్లు కోట్లాది రుపాయల అక్రమ దందాకు పాల్పడుతున్న విషయాన్ని పసిగట్టిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు.. దాడులు నిర్వహిస్తుండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మిల్లర్ల అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.

రైతుల నుంచి మిల్లర్లకు

ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సేకరిస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 2023-24 సంవత్సరంలోని వానాకాలంలో 4,26,576 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. అలాగే యాసంగిలో 5,16,974 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. మొత్తం 9,43,550 మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేసి మారాడించేందుకు (సీఎంఆర్) మిల్లర్లకు అప్పగించింది. మిల్లర్లు క్వింటాల్ వడ్లకు 67కిలోల చొప్పున సీఎంఆర్‌ను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి. వడ్లను మరాడించినందుకు ప్రభుత్వం మిల్లర్లకు చార్జీలు చెల్లిస్తుంది. అయితే నిర్దేశిత సమయంలో మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి బియ్యాన్ని అప్పగించాల్సి ఉన్నప్పటికీ మిల్లర్లు లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయటం లేదు. సీఎంఆర్ గడువును ప్రభుత్వం పలుమార్లు పొడిగించినా ఫలితం లేకుండా పోతోంది.

ఓరుగల్లులో అధికమొత్తంలో పెండింగ్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీఎంఆర్ నిల్వలు అధికమొత్తంలో పెండింగ్‌లో ఉంటున్నాయి. 2023-24 వానాకాలంలో ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4,26,576 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ఈ ధాన్యాన్ని మరాడించి 2,85,972మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి మిల్లర్లు ఇవ్వాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2,21,268 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే మిల్లర్లు అప్పగించారు. సుమారు ఏడాది కాలంగా ఇంకా 64,702 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించటం లేదు. అత్యధికంగా ములుగు జిల్లా నుంచి 15,219 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ప్రభుత్వానికి చేరాల్సి ఉంది. అలాగే మహబూబాబాద్ జిల్లా నుంచి 12,179మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్ల నుంచి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంది. అలాగే ఇదే ఏడాది యాసంగిలో ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని 5,16,974 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి మిల్లర్లకు మరాడించేందుకు సరఫరా చేశారు. ఈ ధాన్యంతో 3,50,492 మెట్రిక్ టన్నులే కస్టమ్ మిల్లింగ్ రైస్ అందించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు కేవలం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,66,737 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ అందించారు. ఇంకా 1,83,171 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. అత్యధికంగా హనుమకొండ జిల్లాలో 50,773మెట్రిక్‌ల సీఎంఆర్, జనగామ జిల్లాలో 42,983 మెట్రిక్ టన్నులు, వరంగల్ జిల్లాలో 38,144 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ పెండింగ్‌లో ఉంది. ఖరీఫ్, యాసంగిలో కలిపి మొత్తం 2,47,873 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉంది. గత 2022-23లో యాసంగి ధాన్యంకు సంబంధించి కూడా ఇంకా 50వేల మెట్రిక్ టన్నుల

మిగతా 7వ పేజీలో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీఎంఆర్ లక్ష్యం చేరని మిల్లులు



2023-24 వానాకాలంలో సీఎంఆర్ వివరాలు (మెట్రిక్ టన్నుల్లో)

జిల్లా	మిల్లర్లకు ధాన్యం	సీఎంఆర్	మిల్లర్లు ఇచ్చింది	సీఎంఆర్ పెండింగ్
వరంగల్	56,968	38,256	29,164	9,092
హనుమకొండ	79,161	53,117	44,827	8,290
జనగామ	80,864	54,179	44,449	9,730
మహ-బాద్	56,775	38,039	25860	12,179
భూపాలపల్లి	51,620	34,585	24,391	10,194
ములుగు	1,01,188	67,796	52,577	15,219
మొత్తం	4,26,576	2,85,972	2,21,268	64,702

2023-24 యాసంగిలో సీఎంఆర్ వివరాలు (మెట్రిక్ టన్నుల్లో)

జిల్లా	మిల్లర్లకు ధాన్యం	సీఎంఆర్	మిల్లర్లు ఇచ్చింది	సీఎంఆర్ పెండింగ్
వరంగల్	1,04,133	70,588	32,444	38,144
హనుమకొండ	1,37,820	93,457	42,684	50,773
జనగామ	1,42,806	97,018	54,025	42,983
మహ-బాద్	31,103	21,150	13,804	7,340
భూపాలపల్లి	57,683	39,182	18,444	20,170
ములుగు	43,429	29,097	5,336	23,761
మొత్తం	5,16,974	3,50,492	1,66,737	1,83,171

రేషన్ రీసైక్లింగ్‌తో సీఎంఆర్‌కు..

సీఎంఆర్ విధానంలో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయనే ప్రచారం జరుగుతోంది. ధాన్యం తీసుకున్న మిల్లర్లు గడువులోపు మరాడించి బియ్యాన్ని అప్పగించాల్సి ఉన్నా కొందరు మిల్లర్లు ప్రభుత్వ ధాన్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యాన్ని మిల్లర్లు మరాడించి, ఆ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి వ్యాపారం చేస్తున్నారని తెలుస్తోంది. ఇటీవల దాడుల్లో బియ్యం పక్కదారి కేసులో అధికంగా వెలుగులోకి వస్తున్నాయి. రూపాయి పెట్టుబడి లేకుండా మిల్లర్లు లక్షల్లో దందా సాగిస్తున్నారు. ఒకవేళ నిర్దేశిత కాలంలో బియ్యం అప్పగించాలని అధికారులు ఒత్తిడి చేస్తే రేషన్ బియ్యాన్నే రీసైక్లింగ్ చేసి అప్పగిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అధికార పార్టీ నేతలు, అధికారు ల అండతో కొందరు మిల్లుల నిర్వాహకులు డీలర్లు, దళారుల వద్ద కిలో రూ.10 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేసి, వాటికి పాలిష్ చేసి సీఎంఆర్ అప్పగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ధాన్యాన్ని మరాడించి బయట మార్కెట్‌లో కిలో రూ.20 నుంచి 25 వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న మిల్లర్లు.. రేషన్ బియ్యాన్ని గ్రామాల్లో వివిధ రూపాల్లో రూ.10కి కొనుగోలు చేసి రీసైక్లింగ్‌తో ప్రభుత్వానికి అప్పగిస్తూ రూ.లక్షల్లో అక్రమార్జనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



అద్భుతాల నెలవు..

- పర్యాటక ప్రాంతాల కూడలి ఓరుగల్లు
- కాకతీయ కాలం నాటి ఆలయాలు.. రమణీయ ప్రకృతి ప్రదేశాలు సొంతం
- ఏటా లక్ష మందికిపైగా సందర్శకుల రాక
- అయినా పర్యాటకాభివృద్ధికి చర్యలు అంతంత మాత్రమే
- నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం



చారిత్రక వారసత్వ సంపద.. అద్భుత శిల్పకళతో అలరారుతూ ఆధ్యాత్మికత తొణికిసలాడే పురాతన ఆలయాలు.. ప్రకృతి రమణీయ అరణ్యాలు.. మైమరిపింపజేసే జలపాతాలు ఉమ్మడి వరంగల్ జిల్లా సొంతం. ఎన్నో అద్భుతాలకు నెలవైన ఓరుగల్లు.. వెయ్యేళ్లకు పైగా చరిత్రకు సాక్ష్యంగా, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనంగా ఉన్న కాకతీయ కట్టడాలు, సుందర సరస్సులు, అందమైన చెరువులను సిగలో దాచుకుంది. దట్టమైన అడవుల్లో కొండల మధ్య కనువిందు చేసే జలపాతాలే కాదు.. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయం, ఆ అడవి మధ్యన కొలువైన సమ్మక్క, సారక్కల క్షేత్రం నుంచి రాష్ట్ర రెండో రాజధాని స్థాయిలో అభివృద్ధి చెందుతున్న ట్రైసిటీలోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయాల వరకూ అన్నీ అద్భుతాలే దర్శనమిస్తాయి. వీటిని తిలకించి తరించేందుకు ఏటా లక్ష మందికిపైగా వస్తుంటారు. ఇంతలా పర్యాటకంగా ఆకట్టుకుంటున్న ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాలు తీసుకుంటున్న చొరవ మాత్రం అంతంతమాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

- హనుమకొండ



వివరాలు 7లో..

రామప్ప దేవాలయాన్ని పరిరక్షించాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

ములుగు, సెప్టెంబరు 26: రామప్ప దేవాలయ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కృషితో రామప్పను వరల్డ్ హెరిటేజ్ సైట్‌గా యునెస్కో గుర్తించిందని తెలిపారు. ఇటీవ ల ప్రధాన ఆలయ సమీపంలోని ఉపాలయమైన గొల్లాల గుడిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. కనీస రక్షణ చర్యలు లేకపోవడంతో విలువైన వారసత్వ సంపద ప్రమాదంలో పడిందని తెలిపారు. వెంకటాపూర్ ఓసీ బొగ్గు గనితో రామప్ప దేవాలయానికి ప్రమాదం పొంచి ఉందని సర్వేల్లో స్పష్టం కాగా ఆలయ పరిరక్షణకు సుప్రీంకోర్టు కూడా సూచనలు చేసిందని గుర్తుచేశారు. బొగ్గు గనికి అనుమతి ఇవ్వవద్దని డిమాండ్ చేశారు.

VAAGDEVI COLLEGE OF PHARMACY
Ramnagar, Hanamkonda - 506 001
(Approved by PCI, Affiliated to kakatiya university)
#2-2-457/3, Ramnagar, hanamkonda, Warangal (T.S.)-506001
Ph : 0870-2455111, Mobile : 9000716969, 9849852248

NOTIFICATION FOR B.PHARMACY, M.PHARMACY, PHARM.D.&PHARM.D (PB)
B-CATEGORY SEATS FOR THE ACADEMIC YEAR 2024-2025

Applications are invited from eligible candidates for the following courses under category-B seats for the academic year 2024-2025.

Courses offered		College Code
B.Phamacy	M.Pharm Pharmaceutices	VAGP
Pharm.D.	M.Pharm Pharmaceutical Analysis	
Pharm.D. (PB)	M.Pharm Pharmaceutical Chemistry	
	M.Pharm Pharmacology	

Applications can be obtained from the college on all working days between **10 AM to 5 PM** Filled in applications shall be submitted on or before **05-10-2024.** Admissions will be made as per the guidelines issued by the Government of Telangana & Kakatiya University from time to time.

Date : 26-09-2024 *Sd/- Secretary & Correspondent*

సేల్స్ రంగంలో రాణించాలనుకునే యువతి, యువకులకు మంచి అవకాశం



మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే
ఆసక్తి, ఉత్సాహముగల అభ్యర్థులకు సేల్స్ రంగంలో... మెళుకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.
- బుక్ చేసిన కాపీ ఒక్కింటికి రూ. 200/- చొప్పున కమీషన్ ఇవ్వబడును.
- ప్రతి ఒక్కరు నెలకు సుమారు రూ. 20,000/- పైన ఆదాయం పొందే అవకాశం కలదు.

-: అర్హతలు :-
- 19 సం॥రాల నుండి 25 సం॥రాల మధ్య ఉండాలి
- తెలుగు అనర్గళంగా మాట్లాడగలగాలి.
- పదవ తరగతి పాస్ ఆపైన

-: పనిచేయవలసిన ప్రాంతం :-
జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా

ఇంటర్వ్యూ తేది : 28-09-2024
సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి 2.00ల వరకు
-: సంప్రదించవల్సిన చిరునామా :-
ఆంధ్రజ్యోతి కార్యాలయం
మేయిన్ రోడ్, భూపాలపల్లి.
సెల్: 9985426984

తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ



ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ములుగు కలెక్టర్, అధికారులు

ములుగు కలెక్టరేట్, సెప్టెంబరు 26: తెలంగాణ సాయుధ పోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. ఆమె ప్రదర్శించిన ధైర్య సాహసాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం జిల్లా సంక్షేమ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. భూమికోసం, భుక్తికోసం, బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ సాహసాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి, బీసీ సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

భూపాలపల్లి కలెక్టరేట్‌లో...

భూపాలపల్లి కలెక్టరేట్: వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు భూపాలపల్లి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి శైలజ, బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లిలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అడవి పందులను చంపిన ఇద్దరిపై కేసు



అడవి పందుల కళేబరాలను స్వాధీనపర్చుకున్న అటవీశాఖ అధికారులు

ములుగు, సెప్టెంబరు 26: ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామంలో కరెంటు ఉచ్చుపెట్టి అడవి పందులను హతమార్చిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్‌వో శంకర్ తెలిపారు. ముందుగా అం దిన సమాచారం మేరకు గురువారం గ్రామ శివా రులోని పత్తిచేల వద్ద రెం డు అడవి పందులను మంటల్లో కాల్చుతుండగా పట్టుకున్నామని తెలిపారు. భూక్య సురేష్, కేలోతు బాలు కలిసి కరెంటు ఉచ్చును ఏర్పాటుచేసి పందులకు చంపారని, వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. వారి నుంచి ఉచ్చుకు ఉపయోగించిన వైరు, కత్తి స్వాధీన పర్చుకున్నామని తెలిపారు. ఎఫ్ఆర్‌వో వెంట డిప్యూటీ రేంజ్ అధికారి శివకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

నిరుద్యోగులు మోసపోవద్దు: డీఈవో రాజేందర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భూపాలపల్లి కలెక్టరేట్, సెప్టెంబరు 26: ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే వారిని నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని డీఈవో రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'వసూళ్ల దందా షురూ..' శీర్షికన ఈనెల 24న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని అక్రమ వసూళ్లకు పాల్పడే ఎన్జీవోను నమ్మి మోసపోవద్దని సూచించారు.

మాది ఎప్పటికీ ప్రజాపక్షమే

సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

కాటారం, సెప్టెంబరు 26: సీపీఎంది ఎన్నటికీ ప్రజాపక్షమే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర సమరశీల పోరాడటమే పార్టీ ధ్యేయమన్నారు. పార్టీ కాటారం మండల ప్రథమ మహాసభను గురువారం స్థానికంగా నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపంగా నేతలు, సభ్యులు మౌనం పాటించారు. అనంతరం జరిగిన సభలో సాయిలు మాట్లాడుతూ సీతారాం ఏచూరి 50ఏళ్ల పాటు పేదల పక్షాన నిలబడ్డ వామపక్ష సూర్యుడని కొనియాడారు. యూపీఏ-1 ప్రభుత్వంలో, నేపాల్ దేశ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన చరిత్ర ఆయనదని అన్నారు. ఏచూరి ఆశయాలను సాధించడానికి పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోలం రాజేందర్ మాట్లాడుతూ బొగ్గు గనుల వేలాన్ని కేంద్రం ఆపాలని, సింగరేణికి నేరుగా కోల్ బ్లాకులను అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. పేదలకు ప్రభు త్వం వెంటనే ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నారు. రేషన్ కార్డులు తక్షణమే జారీ చేయాలని డిమాండ్ చేశారు. కాటారం మండలంలో మినీ స్టేడియం, విద్యార్థులకు ఎస్ఎంఎస్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సభలో సీపీఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, నాయకులు ఇసునం మహేందర్, బొడ్డు స్మరణ్, బొడ్డు కిషోర్, మల్లేశ్వరి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, పబ్బపల్లి కాంప్లెక్స్, ఇ.నం.12-8-138 & 4-296, కెసి కాలనీ, ఎస్‌విఎస్ రోడ్, వరంగల్-506002. నం.2) శ్రీ కోకుల వెంకట నవీన్, తండ్రి కె. శంకరయ్య, ఇ.నం.4-296, కెసి కాలనీ, భీమారం, కరీంనగర్ మెయిన్ రోడ్, వరంగల్-506002, నం.3) శ్రీమతి కోకుల వెంకట రాధిక, భర్త కోకుల వెంకట నవీన్, ఇ.నం.4-296, కెసి కాలనీ, భీమారం, కరీంనగర్ మెయిన్ రోడ్, వరంగల్-506002, నం.4) శ్రీమతి కె.జయలక్ష్మి భర్త కె.శంకరయ్య, ఇ.నం.4-296, కెసి కాలనీ, భీమారం, కరీంనగర్ మెయిన్ రోడ్, వరంగల్-506002 వారు బ్యాంకుకు రావలసిన బకాయిలు, ఇతర ఖర్చులు, **10.05.2024** నుండి చార్జి చేయబడే ఇతర వడ్డీతో **09.05.2024** నాటికి **రూ.31,21,355/-** (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల యాభై ఐదు మాత్రమే) లను రాబట్టుకొనుటకు **SARFAESI** చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూలు8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంకు లిమిటెడ్ అయిన అధీకృత అధికారిచే దిగువ తనఖా పెట్టిన ఆస్తులను రీ-టెండరు-సహిత-బహిరంగ ప్రకటన వేయబడును.

గమనిక : ROI 14% వంతున మొత్తం రూ.1,00,000/- సదుపాయం కొరకు సహఋణగ్రహీతగా ఉన్న మీలోని నం.3 కొరకు నం.2 అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయం (CREDIT CARD AGAINST LOAN - 512120020027578) తేది 19.11.2018 మా 170-వరంగల్ శాఖ పొదిగించింది గమనించగలరు మరియు 09.05.2024 నాటికి మిగులు బకాయి మొత్తం రూ.40,202/-.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి.
(శ్రీమతి కె. జయలక్ష్మి భర్త కె. శంకరయ్యకు చెందిన ఆస్తి)
వరంగల్ జిల్లా, హసన్‌పర్తి మండలం, భీమారం గ్రామం (భీమారం గ్రామం యొక్క సర్వే నం.107లో నిర్మితమైన) వద్ద గల గ్రామ పంచాయతీ నం.4-296 గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనం 250.00 చ.గ.ల విస్తీర్ణం లేదా 209.03 చ.మీ.ల విస్తీర్ణం గలది. సరిహద్దులు : తూర్పు : కుడుకూరి వీరయ్య భూమి, పశ్చిమం : కరీంనగర్ రోడ్, ఉత్తరం : దాసరి సత్యనారాయణ భూమి, దక్షిణం : లేన్.

రిజర్వు ధర: రూ.1,00,00,000/-
(రూపాయలు ఒక కోటి మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
14-10-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ: నం.9-10-2, జెపిఎన్ రోడ్, వరంగల్-506002, టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందరు సంబంధించి అతను/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జెపిఎన్ రోడ్, వరంగల్-506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా అందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0870-2421124, సెల్ నం.9347205227లను సంప్రదించ వచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్డను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 12.08.2024 అధీకృత అధికారి


నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...
పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ ఆత్మీయులలో..
మీ సహోద్యోగులలో...
మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్డ్ అవుతున్నారా ?
అందుబాటు ధరల్లో పదవీ విరమణ ప్రకటనలకు 25% EP లకు 15%
అలాంటి వారు తమ విధి నిర్వహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి... పదవీ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...
ఆంధ్రజ్యోతి ప్రకటనల విభాగము
సంప్రదించండి : 9985411172
హన్మకొండ: 9985411677, 9985411676
వరంగల్: 9985406150, 9985408173
జనగామ: 9866431354,
మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట: 9985418040
జయశంకర్: 9985401232

నేడే బ్రహ్మాండమైన విడుదల



నేడే బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
1.00,4.30,8.00,11.30,3.00,6.30,10.00
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
4.00,7.30,11.15,2.30,6.00,9.45
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
4.15,7.45,11.15,2.30,6.30,9.30
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)
1.00,4.30,8.00,11.30,3.00,6.30,10.00

SVC సంగీత 70 - ఆర్.సి.పురం
4.30,8.00,11.30,3.00,6.30,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
4.00,8.00,11.30,3.00,6.30,10.45
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్
4.00,4.00,4.05,7.30,7.35,8.00,11.00,11.10,11.30
2.35,2.45,3.00,6.10,6.20,6.30,9.45,9.55,10.00
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
7.30,11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
4.00,7.30,11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
4.30,8.15,11.30,2.30,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
మిరాజ్ సినిమాస్ - చందానగర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15
స్వప్న - కాటెదాన్ 2.00,9.00
శ్రీరమణ 35ఎంఎం ఎ/సి - అంబర్‌పేట్
11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్
11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70ఎంఎం ఎ/సి - శంషాబాద్
11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సస్పెన్స్ 70 - ఖైరతాబాద్ 2.45pm
11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
10.20,10.25 తమిళ్: 1.15,7.10
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
9.50,1.20,3.30,7.10,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm
ఆర్.కె. - బంజారాహిల్స్
9.30,12.40,7.20,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
10.20,12.35,4.00,7.30,11.10
గలేరియా - పంజాగుట్ట
10.10,11.45,3.25,7.05,10.45
ఐకాన్ - హైటెక్‌సిటీ
9.30,1.00,3.50,7.15,10.45
జిఎస్‌ఎమ్ - మహీనగూడ
10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
విక్టరీ సత్య - కవాడిగూడ
10.40,11.15,3.00,6.45,10.30
ఓలేకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
10.50,2.30,3.40,6.15,10.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి
10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
9.30,4.25,10.55 తమిళ్: 7.15pm
మంత్రామాల్ - అత్తాపూర్
9.30,12.45,4.25,11.05 తమిళ్: 7.00pm
సుధా - శాలిబండ
10.15,1.25,4.10,11.05 తమిళ్: 11.20pm
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
9.30,12.35,4.15,10.55 తమిళ్: 7.05pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
10.10,12.30,7.30,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్
10.00,12.30,7.30,11.00
సినీటౌన్ - మియాపూర్
9.50,1.10,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
9.50,1.10,7.30,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
9.30,1.15,7.15,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట
10.15,4.30,7.45,10.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
10.30,1.30,4.45,8.00,10.45
ప్రైమ్‌మాల్ - పటేల్‌నగర్ 12.00,7.00

GLOBAL CINEMAS RELEASE

యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- ప్రొఫెసర్లు నారాయణ, వెంకయ్య
- కేయూలో పీడీఎస్‌యూ స్వర్ణోత్సవాలు


వర్సిటీలో ర్యాలీ తీస్తున్న పీడీఎస్‌యూ విద్యార్థులు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 26: యువతతో పాటు అందరూ శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్, కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్యలు పిలుపునిచ్చారు. గురువారం కేయూలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ నేతృత్వంలో 50వ స్వర్ణోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ మొదటి గేటు నుంచి రెండో గేటు వరకు భారీ ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సెమినార్ హాల్‌లో జరిగిన సభలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అలువాల నరేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన కేయూ ప్రొఫెసర్లు ఈసం నారాయణ, వై.వెంకయ్య పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధికి ప్రధాన ఆటంకంగా మారిన కులం, మతం, లింగం, ఆర్థిక అసమానతలను కూకటి వేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. దోపిడీ, పీడన, అణచివేత లేని సమానత్వ సమాజ స్థాపనకు విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకోవాలని అన్నారు. పీడీఎస్‌యూ యువతలో ప్రగతిశీల భావాలను నింపి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటలను నిర్వహించిందని పేర్కొన్నారు. ప్రాశ్చాత్య సంస్కృతిలో యువతలో ప్రగతిశీల భావాలను లోపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, మారకద్రవ్యాలు, ధూమపానం, మద్యపానంలాంటి దురవాట్లకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత నిండు జీవితాలను నాశనం చేసుకుని కన్న తల్లిదండ్రులను ఆశలను అవిరి చేస్తున్నారని వివరించారు. దేశంలో విద్యారంగంలో వస్తున్న మార్పులు దళిత, గిరిజన, అట్టడుగు పేద వర్గాలకు గొడ్డలిపెట్టుగా మారుతున్నాయని అన్నారు. దేశంలో ఉచిత, నాణ్యమైన కామన్ విద్యను అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొఠారి కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శి కంపాటి పృథ్వీ, పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి, రాష్ట్రనాయకులు ముల్క రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహరావు, జిల్లా నాయకులు వినయ్, సంగీత, స్వాతి పాల్గొని మాట్లాడారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పీడీఎస్‌యూ 50 ఏళ్ల ప్రస్థానంలో విద్యారంగ సమస్యలతో పాటు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు చేసిందన్నారు. విద్యార్థుల్లో సమాజంలో ప్రగతిశీల నింపిందన్నారు సభ ప్రారంభంలో పీడీఎస్‌యూ విప్లవ విద్యార్థి అమరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్, ప్రసాద్, శ్రీహరి, బొమ్మ సాంబయ్య, కోలా శంకర్, దుస్స చేరాలు, రంగవల్లి, మధు సూధన్, రాజ్, వరహాలు, రమణయ్య, చాంద్ పాషా, మారోజు వీరన్నలాంటి అమరవీరులకు స్మరిస్తూ మౌనం పాటించి నివాళులర్పించారు.

29న ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, సెప్టెంబరు 26: వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్ బాలబాలికల విభాగంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు అక్టోబరు 4 నుంచి 6వరకు కామారెడ్డిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు తమ ఒరిజనల్ ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం వెంట తీసుకొని ఈనెల 29న ఉదయం 8గంటలకు జేఎన్‌లోని బాడ్మింటన్ కోర్టులో రిపోర్టు చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 9849201467 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు సురేష్


సమావేశంలో మాట్లాడుతున్న దాసు సురేష్

కాళోజీ జంక్షన్, సెప్టెంబరు 26: బీసీలకు రాజ్యాధికారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. ఆధిపత్య వర్గాలు పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీల స్ఫూర్తితో బీసీలకు రాజ్యాధికారం సాధిస్తామని తెలిపారు. బీసీల ఉద్యమాన్ని రాజ్యాధికారం దిశగా పయనింపచేసేందుకు హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో గురువారం నిర్వహించిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్‌లో త్వరలోనే బీసీల భారీ బహి రంగ సభ నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీల హక్కులను గుర్తించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు అమలు చేయకపోవడం బీసీలకు తీవ్ర నిరాశను కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల హక్కుల కోసం పోస్టు కార్డు ఉద్యమాలు, నిరాహార దీక్షలు, ర్యాలీలు, మహా ధర్నాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువైన వరంగల్ నుంచే ఉద్యమాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కుల సంఘాలు, విద్యార్థి సం ఘాలు, ఉద్యమ సంఘాలను సమీకరించి ఉద్యమాన్ని తీవ్రం చేయ నున్నట్లు, బీసీ ఎమ్మెల్యేలు ఇకనైనా కళ్లు తెరిచి బీసీలు కోరుతు న్నట్లుగా రాష్ట్రంలో కులాల జనగణనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దారం జనార్దన్, ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుట్టి శ్యాం యాదవ్, ప్రొఫెసర్ తిరునహరి శేషు, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 26: విదేశాల్లో ఉద్యోగావకాశాల కోసం టామ్‌కామ్ నిర్వహిస్తున్న ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా ఎంప్లామెంట్ ఆఫీసర్ సీహెచ్.ఉమారాణి గురువారం ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం ములుగురోడ్‌లోని ప్రభుత్వ బాలుర ఐటీఐలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగల, అర్హతగల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గల్ఫ్‌దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరీ, జపాన్, పోలండ్, రుమేనియా యూకే లాంటి దేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు టామ్‌కామ్ అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ పూర్తి చేసి కనీసం రెండు నుంచి నాలుగేళ్ల అనుభవం ఉండి 20 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్కులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు 9985483931/ 7995957779/ 7893566493 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎంజీఎం సూపరింటెండెంట్‌గా మురళి

- కేఎంసీ ప్రిన్సిపాల్‌గా రామ్‌కుమార్‌రెడ్డి
- ములుగు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా మోహన్‌లాల్


మురళి


రామ్‌కుమార్‌రెడ్డి

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 26: ఎంజీఎం సూపరింటెండెంట్‌గా డాక్టర్ సీహెచ్.మురళికి పూర్తి అదనపు బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ జీవో ఆర్‌టీ నెం బరు 562ను విడుదల చేశారు. డాక్టర్ మురళి జూలై 23న డాక్టర్ చంద్రశేఖర్ బదిలీపై వెళ్లిన సమయంలో సూపరింటెండెంట్‌గా చార్జి తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రభుత్వ ఉత్తర్వుల కోసం వేచి చూశారు. అదేవిధంగా కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రామ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. హను మకొండలోని టీబీ, ఛాతివ్యాధుల ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ పి.సునీత నియమితులయ్యారు. ములుగు జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సి పాల్‌గా డాక్టర్ బి.మోహన్‌లాల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు ఆర్‌సీ నెంబరు 41208/డి-1/2024ను విడుదల చేసింది.


వేడుకల్లో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

ఉత్కర్ష వేడుకలతో సందడిగా కేఎంసీ

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 26: కాకతీయ వైద్య కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్కర్ష-24 వేడుకల్లో భాగంగా ఆరోరోజు అయిన గురువారం ట్రెజర్ హంట్ నిర్వహించారు. ఇందులో విద్యార్థులు నిధి కోసం సమూహాలుగా ఏర్పడి ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం ఫ్యాషన్ షో ఏర్పాటు చేయగా, వైద్య విద్యార్థులు వివిధ వేషాధారణలో సందడి చేశారు. డీజే పాటలతో ఉత్సాహంగా నృత్యాలు చేసి వైద్య విద్యార్థులు అలరించారు.


అద్భుతాల నెలవు..

● పర్యాటక ప్రాంతాల కూడలి ఓరుగల్లు ● నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం

హనుమకొండ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి రమణీయ ప్రదేశాలు.. సుప్రసిద్ధ ఆలయాలు.. చారిత్రక వారసత్వ సంపద కలగలిసిన ఉమ్మడి వరంగల్‌జిల్లా రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రాలకు నిలయంగా పేరొందింది. వెయ్యేళ్లకు పైగా చరిత్రకు సాక్ష్యంగా, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనంగా ఉన్న కాకతీయ కట్టడాలు, అబ్బురపరిచే శిల్ప సౌందర్యంతో అలరారే ఆలయాలు, సుందర సరస్సులు, అందమైన చెరువులెన్నో ఓరుగల్లు సిగలో మణిహారాలుగా ఉన్నాయి. దట్టమైన అడవుల్లో కొండల మధ్య నిండుకుండల్లా కనువిందు చేసే రామప్ప, లక్నవరం, పాకాల, గణపురం, ధర్మసాగర్, కటాక్షపురం, భద్రకాళి చెరువులతో కూడిన ఎకో టూరిజం ఓవైపు, గోదావరి పరీవాహక ప్రాంతంలోని తాడ్వాయి, ఏటూరునాగారం అభయారణ్యం (టైగర్ పార్క్) మొదలుకొని పాకాల సరస్సు పరిసర ప్రాంతాల్లోని అభయారణ్యం (జింకల పార్క్)లతో కూడిన గిరిజన ఆవాసాల ట్రైబల్ టూరిజయం మరోవైపు, ప్రాచీన చారిత్రకు కట్టడాలతో ముడిపడిన హెరిటేజ్ టూరిజం ఇంకోవైపు సందర్శకులకు కనువిందు చేస్తాయి. ఇలాంటి జీవ వైవిధ్య పర్యాటకం ఒక్క వరంగల్ జిల్లాకే సొంతం. కాకతీయు చరిత్ర, నాటి వైభవాన్ని చాటే వరంగల్ కోట, వేయిస్తంభాల గుడి, రామప్పగుడి, కోటగుళ్లు, జఫర్‌గడ్ కోట, భద్రకాళి దేవాలయం, ఐనవోలు, పాలకుర్తి, మల్లూరు ఆలయాలు, పాండవులగుట్టలోని రాక్ పెయింటింగ్ తదితర పర్యాటక ప్రాంతాలు సందర్శకులను కట్టిపడేస్తాయి. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, వాటి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేక కథనం. అయితే ప్రభుత్వం ఈ పర్యాటక ప్రాంతాలను చూసేందుకు వచ్చేవారి వసతి కోసం రూ.88 కోట్ల వ్యయంతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హరిత హటళ్లను నిర్మించింది.

ఎన్నో ఆధ్యాత్మిక ఆనవాళ్లు..

యునెస్కో గుర్తింపుపొందిన రామప్ప ప్రపంచ వారసత్వ సంపదగా ఉమ్మడి వరంగల్ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసింది. ములుగు జిల్లా కేంద్రానికి 15కి.మీ. దూరంలో వెంకటాపూరం మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ఈ ఆలయం కాకతీయ అపురూప శిల్పకళావైభవానికి ప్రతీకగా నిలిచింది. ఆలయం ఎదురుగా ఉన్న నంది జగత్ప్రసిద్ధమైంది. రామప్ప ఆలయాన్ని అనుకొని సరస్సు ఉండటంతో ప్రకృతి సోయగాలు పర్యాటకుల సొంతమవుతున్నాయి. సకల దేవుళ్ల సాక్షాత్కారం. శివకేశం సమారాధనగా, భూలోకకైలాసంగా ఏకకూట ఆలయంగా నిర్మించడం ఇక్కడి విశిష్టత. కాకతీయుల నాటి అద్భుత నిర్మాణంగా.. హనుమకొండ నడిబొడ్డున ఉన్న శ్రీ రుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి భాసిల్లుతోంది. క్రీశ.1163లో కాకతి రుద్రమ దేవుడు నిర్మించిన ఈ త్రికూటాలయంలోని ఎత్తైన పానవట్టంపై వేంచేసిన శివలింగం నుంచి మండప నిర్మాణం, జీవం ఉట్టిపడేలా కనిపించే నందీశ్వరుడి విగ్రహం వరకూ అన్నీ అద్భుతాలే. ఇక ఓరుగల్లు ప్రజలకు ఇలవేల్పుగా విరాజిల్లుతున్న భద్రకాళి దేవాలయాన్ని క్రీస్తుశకం 10వ శతాబ్దంలో ఎర్ర భూపాలుడు నిర్మించాడు. భద్రేశ్వరీ అనే మరో పేరు కూడా భద్రకాళి దేవికి పూజలందుకుంటున్నారు. దేశంలోని ప్రసిద్ధ దేవాలయల్లో ఒకటిగా శక్తిపీఠంగా ప్రసిద్ధి చెంది.. ఒక పక్క చెరువు, మరో పక్క కొండలు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య నిత్య ధూప, దీప నైవేద్యాలతో కీలక ఉత్సవాలతో ఈ ఆలయం వెలుగొందుతోంది. హనుమకొండలోని మరో దర్శనీయ స్థలం పద్మాక్షి దేవాలయం. కాకతీయరాజుల మూల పురుషుడు మాధవ వర్మ క్రీ.శ 4వ శతాబ్దిలో తమ ఆరాధ్య దేవతైన పద్మాక్షికి ఆలయాన్ని దీనిని నిర్మించాడు. చుట్టూ ఎత్తైన కొండలు, ప్రకృతి అందాలతో ఈ ప్రాంతం అలరారుతోంది. ఈ గుడికి దగ్గరలోనే మహిమాన్వితమైన ప్రాచీన సిద్ధేశ్వరాలయం, జైనతీర్థంకులు కొలువుదీరిన అగ్గలయ్య గుట్ట ఉంది. ఇటీవలే దీనిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దారు. వీటితో పాటు హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి సుమారు 15 కి.మీ. దూరంలో ఉన్న కాకతీయుల కాలం నాటి మరో ఆలయం ఐనవోలు మల్లికార్జునస్వామి దేవాలయం. ప్రతీ ఏటా సంక్రాంతి నుంచి ఉగాది వరకు మహాజాతర జరగడం ఇక్కడి ప్రత్యేకత. క్రీ.శ 11వ శతాబ్దంలో ఈప్రాంతాన్ని పాలించిన త్రిభువనమల్లుడి కాలంలో ఈ ప్రాంతాన్ని అయ్యనవోలు అని పిలిచేవారని, అందుకే దీనికి ఐనవోలు అని పేరొచ్చినట్టు శాసనాలు చెబుతున్నాయి. కాకతీయుల సామంతుడైన అయ్యన మంత్రి ఈ ఆలయాన్ని కట్టించాడు. ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రానికి ఒక కిలోమీటర్ దూరంలోని మల్లూరులోని హేమాచల కొండపై వేంచేసిన లక్ష్మీనరసింహుడు ఉగ్రరూపంలో ఉన్న అర్చామూర్తిగా పూజలందుకుంటున్నాడు. ఐదు దశాబ్దాల కిందట దీపకర్ణి అనే రాజు ఈ ఆలయాన్ని నిర్మించగా త్రేతాయుగం నుంచి ప్రాచీన పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోంది. ఈ ఆలయాన్ని ఆనుకొని కైరన్‌లనే ప్రాచీన సమాధాలున్నాయి. వీటితో పాటు మహబూబాబాద్‌లోని కురవి వీరభద్రస్వామి ఆలయం, అనంతారంలోని శ్రీ వెంకటేశ్వరాలయం, కందగిరిలోని శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం, నర్సింహులపేటలోని ఇంద్రకీలాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, జనగామ జిల్లాలోని చిలుపూరుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఖిలాషాపూర్‌లోని సర్వాయి పాపన్న కోట, పాలకుర్తిలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, జఫర్‌గడ్ ఖిలా, బచ్చన్నపేట మండలం కొడవటూరులోని సిద్ధేశ్వరాలయం మొదలైన దర్శనీయ ప్రాంతాలున్నాయి.





గిరిజన తల్లుల కొలువు.. మేడారం

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే సమ్మక్క సారలమ్మలు కొలువు దీరిన మేడారానికి పర్యాటకుల రాక పెరుగుతోంది. ములుగు జిల్లా కేంద్రానికి 45 కి.మీ. దూరంలో తాడ్వాయి మండల కేంద్రానికి 16కి.మీ. దూరంలో మారుమూల అభయారణ్యంలో ఉన్న ఈ సమ్మక్క సారలమ్మ గద్దెలను రెండేళ్లకోసారి జరిగే జాతర సమయంలో కోటి మందికిపైగా భక్తులు వస్తుండగా.. ప్రస్తుతం సెలవు రోజుల్లో వేలాది మంది దర్శించుకుంటున్నారు. ఇక్కడకొచ్చే పర్యాటకుల కోసం గద్దెలకు సమీపంలోనే పర్యాటక శాఖ హరితహోటల్‌ను నిర్మించింది.

అద్భుత దర్శనీయ ప్రాంతాలు ఉమ్మడి జిల్లా సొంతం

ఉమ్మడి జిల్లాలోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం ఓరుగల్లు కోట. 12,546 అడుగుల వైశాల్యంతో చుట్టూ ఎత్తైన ఏడు ప్రాకారాలతో 77 బురుజులతో కాకతీయ రాజు రుద్రదేవుడి కాలంలో నిర్మితమైంది. 800 ఏళ్లు అవుతున్నా.. కోట ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. ఈ కోటలోని నాలుగు కీర్తితోరణాలు కాకతీయరాజుల ప్రాభవానికి నిలువెత్తు ప్రతీకలుగా దర్శనమిస్తాయి. కోటలో అద్భుతమైన శిల్ప సంపద కనిపిస్తుంది. కోటలోని స్వయం భూ దేవాలయం కాకతీయుల కాలంలో నిర్మించిందే. పర్యాటకుల సందర్శనార్థం కోట మధ్య కాలంలో ప్రతీరోజు కాకతీయుల చరిత్రను తెలియచెప్పే సౌండ్ అండ్ లైట్ షోను ప్రదర్శిస్తున్నారు. కోటలోని గుండు చెరువులో బోటింగ్ సౌకర్యం ఉంది. ములుగు జిల్లా కేంద్రానికి 22 కి.మీ. దూరంలో గోవిందరావుపేట మండలంలోని చల్వాయికి సుమారు 7 కి.మీ.(బుస్సాపూర్) దూరంలో ఉన్న లక్నవరం సరస్సు కూడా చూడదగ్గర ప్రదేశం. వేలాడే వంతెన, సరస్సులో బోటింగ్ ఇక్కడి ప్రత్యేకతలు. ఒక రోజు బస చేయడానికి వీలుగా హరిత హోటల్ ఉంది. ఇదే ములుగు జిల్లా కేంద్రానికి 65 కి.మీ. దూరంలో వాజేడు మండలంలో దట్టమైన అడవి లో పచ్చదనాన్ని అల్లుకొని నీటి హొయలతో హోరెత్తించే బొగత జలపాతం వానాకాలంలో పర్యాటకులను ఆకర్షిస్తోంది. వేసవిలో కళతప్పుతూ.. వానాకాలంలో ఉప్పొంగుతూ.. సహజ అందాలను పంచుతోంది. ఇది సినిమా షూటింగ్‌లు, షార్ట్ ఫిల్మ్‌ల చిత్రీకరణకు అనువైన ప్రాంతం కూడా. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి సుమారు 30 కి.మీ. దూరంలో పరకాల-భూపాలపల్లి రోడ్డులో రేగొండ మండలం తిరుమలగిరి శివారులో పాండవుల గుట్టలున్నాయి. పాండవులు దుర్యోధనుడి కంట పడకుండా కొంత కాలం అజ్ఞావవాసం చేశారని చెప్పుకొనే పాండవుల గుట్టలపై క్రీస్తుపూర్వం 8వేల ఏళ్ల నాటి అపురూప రేఖా చిత్రాలు ఉన్నాయి. ఈగుట్టల శ్రేణిలోనే బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయం కూడా ఉంది.


పర్యాటకాభివృద్ధికి ప్రణాళికేది?

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఇప్పటి వరకు సమగ్రమైన ప్రణాళిక అమల్లోకి రాలేదు. గత ప్రభుత్వం పెద్దగా తీసుకున్న చర్యలు కూడా ఏమీ లేవు. కేంద్ర ప్రభుత్వమే ఎకో, ట్రైబల్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు రూ.90కోట్లను విడుదల చేసింది. ఈ నిధులతోనే గిరిజన, అటవీ ప్రాంతాల్లో ట్రైబల్ టూరిజాన్ని అభివృద్ధి చేశారు. స్మార్ట్ సిటీ నిధులతో వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువు, జైన క్షేత్రమైన అగ్గలయ్య గుట్ట, కాజీపేటలోని దర్గా తదితర ప్రదేశాలను అభివృద్ధి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశించినమేర నిధులు ఇవ్వడం లేదన్న విమర్శలున్నాయి. పర్యాటక ప్రాంతాల సందర్శనకు ఏటా ఉమ్మడి వరంగల్‌కు లక్ష మందికిపైగా దేశ, 15వేల మందికిపైగా విదేశీ సందర్శకులు వస్తుంటారు.









విద్యాసంస్థల్లో యువ టూరిజం క్లబ్‌లు

పర్యాటకంపై అవగాహనే లక్ష్యంగా నిర్వహణకు ఏర్పాట్లు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 25: సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడేందుకు, పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసింది. విద్యార్థులకు, యువతకు పర్యాటకంపై అవగాహన కల్పించేందుకు 'యువ టూరిజం క్లబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో నిర్వహించే ఈ క్లబ్‌లు పర్యాటక రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై దృష్టి సారిస్తాయి. ఈ క్లబ్‌లలో 7వ తరగతి నుంచి కళాశాలలో చదివే అంటే 12వ తరగతి విద్యార్థుల వరకు సభ్యులుగా ఉంటారు. ప్రతీ క్లబ్‌కు ఒక విద్యార్థి నాయకుడిగా, ఒక ఉపాధ్యాయుడు సమన్వయకర్తగా నాయకత్వం వహిస్తారు. అన్ని పాఠశాలలు ఆన్‌లైన్ ద్వారా ytc.tourism.gov.in/club.rigistration వెబ్‌సైట్‌లో తమ పాఠశాల యువ టూరిజం క్లబ్ వివరాలజూజీ రిజిస్టర్ చేసుకొని సర్టిఫికెట్ పొందాలి.

యువ టూరిజం క్లబ్‌ల లక్ష్యాలివీ..

దేశంలోని ముఖ్యంగా రాష్ట్రంలోని విభిన్న సంస్కృతులు, భౌగోళిక పరిస్థితుల గురించి విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించడం. పర్యాటకం, పర్యావరణం, ప్రకృతి పట్ల స్నేహం, ప్రయాణ మనస్తత్వాన్ని నేటి యువతలో పెంపొందిస్తాయి. యువత మరియు రాబోయే తరానికి పర్యాటక ప్రాముఖ్యతను వివరిస్తూ దేశంలోని అనేక కళలు, సాంస్కృతిక రూపాల ప్రశంసలకు దోహదపడే విభిన్న కార్యకలాపాలను చేపడతాయి. అలాగే పర్యాటకం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాల్లో పాలుపంచుకుంటాయి. విద్యార్థులతో తమ ప్రాంత పర్యాటకాన్ని ప్రచారం చేయించడాన్ని కూడా ఈ క్లబ్‌ల బాధ్యతగా తీసుకుంటాయి.

పర్యాటకంపై అవగాహన కల్పించడమే లక్ష్యం

కె.రాము, డీఈవో, జనగామ



ప్రభుత్వ విద్యనభ్యసించే విద్యార్థులకు పర్యాటకంపై అవగాహన కల్పించే లక్ష్యంతో యువ టూరిజం క్లబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం సమాయత్తమైంది. 7వ తరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు ఈ క్లబ్‌లో సభ్యులుగా ఉంటారు. బాలురు, బాలికల ప్రాతినిధ్యం సమానంగా ఉండాలి. దీనికి ఒక ఉపాధ్యాయుడు ఇన్‌చార్జ్‌గా ఉంటాడు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా క్లబ్‌లను ఏర్పాటు చేస్తారు.

కోకరిక్యులర్ యాక్టివిటీగా క్లబ్‌ల నిర్వహణ

బొమ్మనబోయిన శ్రీనివాస్, జిల్లా గుణాత్మక విద్య సమన్వయ అధికారి, జనగామ



ప్రభుత్వం విద్యార్థులకు కోకరిక్యులర్ యాక్టివిటీగా క్లబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. ఇవి విద్యార్థుల్లో ఉత్సుకత, సాహసోపేత, సృజనాత్మకత, ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తాయి. ఫీల్డ్ ట్రిప్స్, విజ్ఞాన విహార యాత్ర, శాస్త్ర సాంకేతిక ఉన్నత విద్యా సంస్థల, చారిత్రక కట్టడాల సందర్శనలో ఈ క్లబ్‌లు తోటి విద్యార్థులకు మార్గదర్శనం చేస్తాయి.

క్లబ్‌ల అభివృద్ధికి సమర్థవంతంగా కృషి

బి.వెంకట్‌రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి, జనగామ



ప్రభుత్వం విద్యార్థులకు పర్యాటక రంగంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ క్లబ్‌ల అభివృద్ధికి కృషి చేస్తాం. విద్యార్థులకు, యువతకు సంస్కృతి, సంప్రదాయాలు, దేశంలోని విభిన్న సంస్కృతిపై అవగాహన కల్పిస్తూ కింది తరం వారికి ఈ క్లబ్‌ల ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని కల్పించనున్నారు.

మిల్లర్ల దొంగాట!

(5వ పేజీ తరువాయి)

సీఎంఆర్ పెండింగ్‌లో ఉన్నట్లుగా సమాచారం. మూడు సీజన్‌లకు సంబంధించి సుమారు 3లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ పెండింగ్‌లో ఉండటంతో పౌరసరఫరాల శాఖ అధికారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

అధికారుల దాడులతో అక్రమాలు వెలుగులోకి..

ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారుల బృందాలు వేర్వేరుగా సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లపై దాడులు నిర్వహిస్తున్నారు. దీంతో మిల్లుల్లో అక్రమంగా సీఎంఆర్ అమ్ముకోవటంతో పాటు రీసైక్లింగ్ దందా వెలుగులోకి వస్తోంది. ఇటీవల ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో నారాయణ అగ్రో ఇండస్ట్రీస్ 2022-23 రబీలో 4,298.200 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందులో 2,922.776 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా, 1,345.535టన్నులు అప్పగించారు. మిగిలిన 1,577.246టన్నులను ప్రభుత్వానికి అప్పగించలేదు. ఈ మొత్తం బియ్యం 57,987బస్తాల్లో నిల్వ ఉండాలి, కానీ, మిల్లులో కేవలం 7,224 బస్తాలే ఉన్నాయి. మిగతా 50,763బస్తాల్లో రూ.7,12,40,546ల విలువైన బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా, బయట మార్కెట్‌లో అక్రమంగా అమ్ముకున్నట్లుగా సివిల్ సప్లయీస్ అధికారులు గుర్తించి కేసు నమోదు చేశారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొగిలిచర్ల గ్రామంలో శ్రీనవ్య రైస్‌మిల్లుపై గత శనివారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. 2022-23కు సంబంధించిన 53,560 క్వింటాళ్ల వడ్లు మరాడించి 36,420క్వింటాళ్ల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించాల్సి ఉంది. అయితే 8,871క్వింటాల్ మాత్రమే సీఎంఆర్ అప్పగించారు. వేరే చోట కొంత ధాన్యం చూపించినా ఇంకా రూ.8.37కోట్ల విలువైన 34,273 క్వింటాళ్ల ధాన్యం లేకపోవడంతో విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. ఇలా ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించి, మిల్లర్ల అక్రమాలను ప్రభుత్వం వెలుగులోకి తీసుకవస్తుంది. దీంతో ఇన్నాళ్లు సీఎంఆర్ ఇవ్వకుండా దొంగాటాడిన మిల్లర్లలో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇటీవల పలు మిల్లుల్లో జరిగిన దాడులు ఇలా..

- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేటలోని లక్ష్మీపారా బాయిల్డ్ రైస్ మిల్లుపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి రూ.6.49కోట్ల విలువైన ధాన్యం మరాడించి అమ్ముకున్నట్లుగా గుర్తించి కేసులు నమోదు చేశారు.
- హనుమకొండ జిల్లా ఎలకతుర్తి మండలం పెంచికలపేట గ్రామశివారులోని బాలాజీ పారాబయిల్డ్ ఇండస్ట్రీస్‌లో రూ.7.50కోట్ల విలువైన ధాన్యాన్ని మాయం చేసినట్టు గుర్తించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మిల్లు యాజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో లక్ష్మీగణపతి ఇండస్ట్రీస్‌లో రూ.15.36కోట్ల ధాన్యాన్ని పక్కదారి పట్టించటంతో యాజమానిపై కేసు నమోదు చేశారు.
- జనగామ జిల్లా దేవురుప్పుల మండలం మచ్‌పహడ్ గ్రామంలోని శ్రీసాయిరాం బిన్నీ రైస్ మిల్లులో రూ.5.67కోట్ల ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్టు గుర్తించి కేసులు నమోదు చేశారు.

తీరు మార్చుకోని నకిలీ వైద్యులు

టీజీఎంసీ అధికారుల తనిఖీలు

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 26: తెలంగాణ వైద్య మండలి అధికారులు, వరంగల్ యాంటీక్వాకరీ బృందం సభ్యులు వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నా పలువురు నకిలీ వైద్యులు తీరు మార్చుకోవడం లేదు. ఐఎంఏ, హెచ్‌ఆర్‌డీఏ జిల్లా సభ్యులు డాక్టర్ వి.నరేశ్ కుమార్, డాక్టర్ వద్దిరాజు రాకేశ్, డాక్టర్ అన్వర్‌మియా, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ అజిత్‌పాషాలు హనుమకొండలోని భీమారం, దీన్‌దయాల్‌నగర్ కాలనీ, వరంగల్‌లోని రామన్నపేట ప్రాంతాల్లో నకిలీ వైద్యులు ఆర్‌ఎంపీ, పీఎంఆపీ సెంటర్లపై గురువారం తనిఖీలు నిర్వహించారు. భీమారంలోని ఇందిరాగాంధీ విగ్రహం వెనుకాల శ్రీకళ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు నకిలీ వైద్యుడు గొర్రె నరేశ్, రాజ్ హోటల్ దగ్గర దీన్‌దయాల్‌నగర్ అభిరామ్ క్లినిక్ నిర్వాహకుడు నకిలీ వైద్యుడు ఈసంపల్లి మహేందర్, జనరల్ నర్సింగ్ చదివి వైద్యుడి వలె క్లినిక్ బోర్డు ఏర్పాటు చేసి అధిక మోతాదులో ఎలాంటి శాస్త్రీయత లేకుండా యాంటీబయాటిక్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు టీజీఎంసీ అధికారులు గుర్తించారు. రామన్నపేటలోని నకిలీ వైద్యుడు ఆర్‌ఎంపీ బి.జ్ఞానేశ్వర్, ఏఎన్‌ఎం చదివి డాక్టర్‌గా స్టెరాయిడ్స్, నొప్పి నివారణ ఇంజక్షన్లు, యాంటీబయోటిక్ ఇంజక్షన్లు, సెలైన్ బాటిల్స్ ఇస్తున్నట్లు గుర్తించి ఆధారాలను కౌన్సిల్‌కు పంపించారు. ఈ ముగ్గురు నకిలీవైద్యులపై ఎన్‌ఎంసీ 34, 54 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు టీజీఎంసీ అధికారి, పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేశ్‌కుమార్ తెలిపారు.

టాస్క్‌ఫోర్స్ కొరడా

రూ.8లక్షల సామగ్రి స్వాధీనం

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 26: కాలం చెల్లిన బేకరి ఉత్పత్తులపై టాస్క్‌ఫోర్స్ కొరడా ఝుళిపించింది. ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వరంగల్‌లో సంతోష్‌కుమార్ నకిలీ బేకరి ఉత్పత్తులు విక్రయిస్తున్నారనే సమాచారంతో గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న రూ.8లక్షల విలువైన 196 రకాల నకిలీ బేకరి ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సంతోష్‌కుమార్‌ను విచారణ నిమిత్తం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రవికుమార్ తెలిపారు.

డిగ్రీ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 26: కేయూ పరిధిలో డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ రెగ్యులర్, బ్లాక్‌లాగ్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును అక్టోబరు 5 వరకు పొడిగించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసుంతో అక్టోబరు 15 వరకు గడువు పొడిగించినట్లు వివరించారు. ఇతర వివరాలకు కేయూ వెబ్‌సైట్ http://www.kuonline.co.in లో చూడాలని పేర్కొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

వరంగల్ క్రైం, సెప్టెంబరు 26: మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతినగర్‌లో పెయింట్‌షాపులో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం దాడి చేశారు. రూ.30వేల నగదు స్వాధీనం చేసుకుని పేకాట అడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం ఆరుగురిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ ఎస్. రవికుమార్ ధ్రువీకరించారు.

ఒకే ఘటనలో రెండు కేసులు నమోదు

- విధులకు ఆటంకం.. విచారణలో బెదిరింపులు
- నిందితుడి అరెస్టు, కోర్టులో రిమాండ్

బయ్యారం, సెప్టెంబరు 26 : విధులకు ఆటంకం కల్పించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్న క్రమంలో ఆత్మహత్యాయత్నంతో బెదిరింపులకు పాల్పడిన నిందితుడిపై మరోకేసు నమోదు చేసి.. గురువారం అరెస్టు చేసి కోర్టులో రిమాండ్ పరిచినట్లు ఎస్సై తిరుపతి పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కస్తూరినగరం గ్రామంలో గతనెల 13న ఓ ఏఎన్‌ఎం విధులు నిర్వర్తిస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ధరావత్ మోహన్ ఏఎన్‌ఎం విధులను ఆటంక పర్చడంతో పాటు దూషించి, అవమాన పరిచాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు ఐపీసీ సెక్షన్ 132/బీఎన్‌ఎస్ ప్రకారం తొలుత కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా తాను సిబ్బందితో కలిసి కస్తూరినగరం గ్రామానికి విచారణకు వెళ్లగా, మీరు విచారణకు ఎందుకు వచ్చారంటూ నిందితుడు విచారణకు అడ్డుతగులటంతో పాటు ఆత్మహత్యాయత్నాంతో బెదిరింపులకు పాల్పడగా నూతన చట్టం ప్రకారం ఐసీఈ సెక్షన్ 132/ బీఎన్‌ఎస్, 226/ బీఎన్‌ఎస్ కింద మరో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు కేసులలో నిందితుడైన మోహన్‌ను గురువారం ఆరెస్టు చేసి, కోర్టులో రిమాండ్ పరిచినట్లు ఎస్సై తెలిపారు. కాగా, నూతన చట్టం ప్రకారం విధులకు ఆటంకం కల్పించడం, విచారణలో బెదిరింపులకు పాల్పడటంపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.


యశ్వంతాపూర్ విషాదానికి 70 ఏళ్లు

- నాటి రైలు ప్రమాదంలో 300 మంది జలసమాధి
- శవాల గుట్టలతో తల్లడిల్లిన పల్లెలు
- కలత చెందిన నాటి రైల్వేశాఖ మంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి
- నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా

లింగాలఘణపురం/జనగామ కల్చరల్, సెప్టెంబరు 26: బ్రిటీష్ పాలనను అంతమొందించి స్వతంత్ర స్వేచ్ఛావాయువులను పీల్చుకుంటున్న తరుణమది.. అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడేళ్లు మాత్రమే అయ్యింది. సరికొత్త రాజ్యాంగం రూపుదిద్దుకున్న నాలుగేళ్లకు.. అప్పుడప్పుడే పాలన గాడినపడుతున్న వేళ.. ఓ నిశిరాత్రి జరిగిన పెనుప్రమాదం యావత్ దేశాన్ని కుదిపేసింది. అంతేకాదు.. ఓ కేంద్ర మంత్రి కలతకు కూడా కారణమైంది. అదే 300 మంది ప్రయాణికులను పొట్టనబెట్టుకున్న యశ్వంతాపూర్ రైలు ప్రమాదం. ఈ ప్రమాదం జరిగి శుక్రవారానికి 70 ఏళ్లు పూర్తవుతోంది.

ఏడు దశాబ్దాల కన్నీటి చరిత్ర..

1954 సెప్టెంబరు 27న సోమవారం రాత్రి 7 గంటలకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి జీటీ- గ్రాండ్ టాంక్(నిజాముద్దీన్) ఎక్స్‌ప్రెస్ బయలుదేరింది. అప్పటికే భారీ వర్షం పడి.. యశ్వంతాపూర్ వద్ద వాగు ఉప్పొంగుతోంది. ఈ క్రమంలోనే ఆ రైలు జనగామ రైల్వేస్టేషన్ దాటి.. 5నిమిషాల వ్యవధిలో రాత్రి 11:15గంటలకు యశ్వంతాపూర్ వాగుపైనున్న రైల్వేబ్రిడ్జిని దాటుతోంది. కానీ వాగు మరింత ఉగ్రరూపం దాల్చడంతో రైలు ఇంజన్, ఆ వెనుక రెండు బోగీలు రైల్వేబ్రిడ్జిని దాటి ముందుకు వెళ్లగా.. ఒక్కసారి బ్రిడ్జికూలిపోయింది. దీంతో వెనుక ఉన్న నాలుగు బోగీల లింకు ఊడిపోయి అమాంతం వరదప్రవాహంలో పడటంతో ఆ బోగీల్లో ప్రయాణిస్తున్న సుమారు 300మంది ప్రవాహంలో కొట్టుకుపోయారు. అప్పటికే గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు ఏం జరిగిందో తెలుసుకునే ప్రాణాలు నీటిలో కలిసిపోయాయి. అయితే ప్రమాదం జరిగిన రెండు రోజుల దాకా మృతదేహాలు లభ్యం కాలేదు. చివరకు ఘటనా స్థలం నుంచి లింగాలఘణపురం మండలం నెల్లుట్ల, పటేల్‌గూడెం, నవాబుపేట, వడ్డిచర్ల, దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామాల మీదుగా కొట్టుకుపోయి 15కిలోమీటర్ల దూరంలో లభ్యమయ్యాయి. అలా లభ్యమైన వందలమంది మృతదేహాలను నాలుగు చోట్లకు చేర్చారు. నాడు ఆ శవాలగుట్టలను చూసి స్థానికులు కన్నీటిపర్యంతమయ్యారు. అంతేకాదు వాగు పరిసర గ్రామాల మృతదేహాలు కుళ్లిన వాసనను తట్టుకోలేకపోయారని చెబుతుంటారు. ఈ ఘటనను జనగామ ప్రాంత ప్రజలు ఇప్పటికీ మూఢవిశ్వాసాలతో జోడించి చర్చించుకుంటారు. అంతేకాకుండా చాలామంది కళాకారులు పల్లెసుద్దులు, వీధినాటకాలు, భాగవతాలు, ఒగ్గుకథల రూపంలో దుర్ఘటనను కళ్లకు కట్టినట్లుగా వివరించడం విశేషం.



నాడు కూలిన వంతెన స్థానంలో నిర్మాణమైన వంతెన

ప్రయాణికుల ఆర్తనాదాలతో ఉలిక్కిపడిన పల్లెలు

గ్రాండ్‌టాంక్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురవడంతో ప్రయాణికులు చేసిన హాహాకారాలతో సమీప గ్రామాలు ఉలిక్కిపడ్డాయి. గాఢ నిద్రలో ఉన్న నెల్లుట్ల, యశ్వంతాపూర్, జనగామ ప్రజలను వారి ఆర్తనాదాలు ఉలిక్కిపడి లేచేలా చేశాయి. భారీ వర్షంలో ధైర్యం చేసి అటుగా వెళ్లి ప్రయత్నించిన కొద్దిమంది జరిగిన ఘటనను చూసి చలించిపోయారు. తమ వాళ్లను కాపాడాలని ఆర్తనాదాలు చేస్తున్న తీరుతో కన్నీటిపర్యంతమయ్యారు. అప్రమత్తమై ఆదుకునేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆ పరిస్థితుల్లో ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది.

నైతిక బాధ్యత వహించిన రైల్వేశాఖ మంత్రి

యశ్వంతాపూర్ ప్రమాద ఘటనలో 300మంది ప్రయాణికులు జలసమాధి కావడంతో అప్పటి రైల్వేశాఖ మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి తీవ్రంగా కలత చెందారు. తన శాఖలో జరిగిన వైఫల్యం కావడంతో నైతిక బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇది నాటి దేశ రాజకీయాల్లో సంచలనమైంది.

శవాలపై ఆభరణాల చోరీ..

రైలు ప్రమాదం జరిగిన తర్వాత మృతదేహాలను వెలికితీసేందుకు ఓ వైపుసహాయక చర్యలు జరుగుతుండగానే మరో వైపు కొందరు మానవత్వాన్ని మరిచి మృతదేహాలపై ఉన్న బంగారు ఆభరణాలను, బ్యాగుల్లోని డబ్బులు, సామగ్రిని దోచుకున్నట్టు స్థానికులు ఇప్పటికీ చెబుతుంటారు. దుండగులు శవాలపై ఎగబడి మరీ కిలోల కొద్దీ బంగారు, వెండి ఆభరణాలు, బంగారు నాణేలు, రూ.లక్షల నగదును దోచుకు దోచుకున్న వారిలో నేడు ఆర్థికంగా నిలదొక్కుకున్న కుటుంబాలు ఇప్పటికీ ఉన్నాయని చర్చించుకుంటూ ఉంటారు.

ఉప ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధం

- ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు
- అవినితీ అక్రమాలకు మారుపేరు బీఆర్ఎస్
- కేసీఆర్ కుటుంబం దోపిడీకి తెగబడింది
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 26: ఇప్పట్లో ఉప ఎన్నికలు రావని, ఒకవేళ వచ్చినా తాము ఎదుర్కోవడా నికి సిద్ధంగా ఉన్నామని, ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలం గా ఉన్నారని జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొ న్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప లు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తాటాకుచప్పు ళ్లకు బెదిరేది లేదని, అసలు ఉప ఎన్నికలంటూ వస్తే ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా రావని, ముఖ్యంగా తమ పార్టీకి డిపాజిట్ వస్తుందో రాదో బీఆర్ఎస్ వాళ్లే ఆలోచించుకోవాలన్నారు. తన మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇలాంటివెన్నో ఎదుర్కొన్నానని, తన ఎదుట ఎగిరెగిరి పడిన వారెందరో కనుమరుగయ్యారన్నారు.

ప్రజాస్వామ్యం పట్ల, కోర్టులు, ఎన్నికల వ్యవస్థల పట్ల తనకు గౌరవం ఉందని, ఏ పరిస్థితి వచ్చిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలి పారు. సిగ్గు లేకుండా బీఆర్ఎస్ నా యకులు ఫిరాయింపులపైన మాట్లాడుతున్నారని, పదేళ్ల కాలంలో 38 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నది వాళ్లు అని, చివరకు రాజకీయ పార్టీల శాసనసభ పక్షాలను సైతం విలీనం చేసుకున్నది వారు కాదా అని ప్రశ్నించారు. అప్పుడు వారికి ప్రజాస్వామ్యం, నైతిక విలువలు, ఫిరాయింపుల చట్టం గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అవినీతి అక్రమాలకు మారు పేరని, ఉమ్మడి వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేయవద్దు, జిల్లాకు ఉన్న చరిత్రను నాశనం చేయవద్దు అని మొత్తుకున్నా కేసీఆర్ వినలేదని, ఈ విషయమై తాను ఎదురు తిరిగినందున రెండోసారి తనకు మంత్రిపదవి ఇవ్వలేదని ఆరోపించిన ఆయన ఈ విషయంలో తాను బాధ పడలేదన్నారు. ఎలాంటి కారణాలు లేకుండానే జిల్లాను ఆరు ముక్కలు చేశారన్నారు.

వరంగల్ జిల్లా గొప్పదనం, చరిత్రను నాశనం చేయడానికే కేసీఆర్ ఆరు ముక్కలు చేశారన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రజాస్వా మ్యవాదుల నోళ్లు నొక్కి ఇష్టారీతిన దోపిడీ చేశారని, మొత్తం కుటుంబం దోపిడీకి తెగబడిందని, కుటుం బం చేతిలో తెలంగాణ బందీగా మారిందని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో వేల ఎకరాల భూములు, కోట్ల విలువైన భవనాలు కేసీఆర్ కుటుంబానికి ఎక్కడి నుంచి వచ్చాయో తెలంగాణ ప్రజలకు తెలపా ల్సిన అవసరం ఉందన్నారు. తొమ్మిది నెలలు పూర్తి కాని కాంగ్రెస్ ప్రభుత్వం పైన చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని విధంగా సీఎం రేవంత్ రెడ్డి 23 లక్షల మంది రైతులకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు బెలిదె వెంకన్న, జగదీష్‌చందర్ రెడ్డి, శిరీష్ రెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం

భూపాలపల్లిటౌన్, సెప్టెంబరు 26: భూస్వామ్య పెత్తందారి విధానంపై వీరోచిత పోరాటం చేసి ప్రజల హక్కులను కాపాడిన చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన గురువారం ఆవిష్కరించారు. ఐలమ్మ ధీరత్వాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఐలమ్మ మనువరాలుకు శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలుగా బాధ్యతలు అప్పగించడం సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్‌శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మునిసిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, నాయకులు పైడిపల్లి రమేష్, బుర్ర కుమారస్వామి, మురళీధర్, ముంజాల రవీందర్, బుర్ర కొంరయ్య, ముద్దమల్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

చాకలి ఐలమ్మ జయంతి వేడుకల సందర్భంగా ఆమె విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరణమారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ విగ్రహం తన హయాంలోనే ఏర్పాటు చేశామని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశానని, వాటిని నీరుగార్చకుండా ప్రస్తుత పాలకులు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. పలు కుల సంఘాలకు స్థలాలు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కటకం జనార్దన్, సిద్ధు, మురళీధర్, తిరుపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వీర వనిత యాదిలో..

మంగపేట: రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. నూతలకంటి రాధిక, రాచకొండ భారతమ్మ, కొండపర్తి రమ, వేల్పుల స్వరూప, సౌజన్య, మానస, గట్టికొప్పుల కాంతమ్మ, తాటి రమణ, చల్లగురుగుల తిరుపతి, పుణ్యం వెంకటేశ్వర్లు, నూతలకంటి శ్రీను, ఈశ్వర్‌చంద్, రాము, మల్లేష్, కృష్ణ, రమేష్, నరేష్, రాచకొండ గణేష్, నారాయణ, రాములు, లొంక వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాల: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండలంలోని నైన్‌పాక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కారోబార్ కంచర్ల శంకర్, రజక సంఘం నాయకులు కంచర్ల రమేష్, కుమార్, మొగిళి, సాంబయ్య, రాములు, రాయకొంరు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





భూపాలపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

● మల్హర్ : మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు పలు గ్రామాల్లో గురువారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి, రజక సంఘం నాయకులు పైడాకుల లక్ష్మయ్య, పైడాకులు కిరన్, రాజేశం, కనుకుల రాకేష్, సమ్మయ్య, రాచర్ల చందు తదితరులు పాల్గొన్నారు.

● మహదేవపూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి దుంద్రా రమేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్.ప్రసాద్, అధ్యాపకులు అబ్దుల్ గని, రమేష్, సమ్మయ్య, సదాశివ్, సదానందం, సంధ్య, శ్వేత, రమాదేవి, పిన్నయ్య, పోచయ్య, శైలజ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● కాటారం : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో రజకసంఘం ఆధ్వ ర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జరిగాయి. రజక సంఘం నాయకులు లింగయ్య, ఐలయ్య, శ్రీనివాస్, మహేందర్, రాజేందర్, శంకర్, సురేష్, పవన్, హరీష్, రాజయ్య, రజనీకాంత్, రమేష్, బీఆర్ఎస్ నేత జక్కు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

● ఏటూరునాగారం: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని వైజంక్షన్‌లోని ఆమె విగ్రహం వద్ద నిర్వహించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర లాలయ్య, మండల కోశాధికారి ముక్కెర బిక్షపతి, జిల్లా కన్వీనర్ పర్వతాల లాలయ్య, ఉపాధ్యక్షులు చింతలపల్లి సుమన్, మాదారపు నగేష్, సహాయ కార్యదర్శి పర్వతాల పెద్దరాంబాబు, గౌరవ సలహాదారులు ముక్కెల లాలయ్య, చింతలపల్లి వెంకటేశ్వర్లు, కుదురుపాక రాజేష్, పర్వతాల మంగమ్మ, ముక్కెర రవి, అకినపల్లి రవి, ముక్కెర రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శుల నిరసన

వాజేడు, సెప్టెంబరు 26: మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లాలో చిన్న చిన్న కారణాలు చూపుతూ జీపీ కార్యదర్శులను సస్పెండ్ చేయడం అమానుషమన్నారు. అనంతరం ఎంపీడీవో విజయకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు గడ్డం కార్తీక్, ఉయిక రమేష్, చిచ్చడి ఆశోక్, సరిత, శిరిష, కోటేశ్వరరావు, ప్రసాద్, ఖయ్యూం, నరేష్ పాల్గొన్నారు.

● కాటారం : మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నల్లగొండ జిల్లాలో అకారణంగా విధుల నుంచి సస్పెండ్ చేసిన కార్యదర్శులకు సంఫీుభావంగా ఆందోళన చేశారు. జీపీ కార్యదర్శులు సమీర్‌ఖాన్, ఉమాదేవి, శంకర్, రాజశేఖర్, శ్రీనివాస్, సురేష్, వంశీకృష్ణ, కుమారస్వామి, శివకుమార్, లక్ష్మి, జ్యోత్స్న, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూపాలపల్లిటౌన్, సెప్టెంబరు 26: భూపాలపల్లి పట్టణంలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం శంకుస్థాపన చేశారు. పలు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కారల్ మార్క్స్‌కాలనీ, పోలీస్‌స్టేషన్‌రోడ్డు, తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులు ఫేజ్-5 కింద రూ.140కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో అంతర్గత రోడ్లు, డ్రెయినేజీని నిర్మించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై అవగాహన పెంచుకోవాలి

గణపురం: గ్రామాల్లో సురక్షితమైన మంచినీటిని సరఫరా చేసేందుకు సహాయకులకు అవగాహన అవసరమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కేటీపీపీ కాలనీలోని సమావేశపు హాలులో మిషన్ భగీరథ, ఇంట్రా, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులను కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమ లక్ష్యాన్ని ప్రజలకు సురక్షితమైన మంచి నీటిని అందించాలని కోరారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ఆర్థిక పరమైన సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ మంచినీటి సమస్యల ఎక్కడున్నా పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, ప్రత్యేక అధికారులు తక్షణంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, మిషన్ భగీరథ, ఇంట్రా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

రైతు కుటుంబానికి బీమా అందజేత

ములుగు, సెప్టెంబరు 26: ములుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడైన బల్గూరి చిన్నసారయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీలో భాగంగా రూ.లక్ష విలువైన బీమా ప్రొసీడింగ్‌ను ఆయన కుటుంబ సభ్యులకు సంఘం చైర్మన్ బొక్క సత్తిరెడ్డి చేతుల మీదుగా గురువారం అందజేశారు. అలాగే డీసీసీబీ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన తిరుపతిని సంఘం పాలకవర్గం సన్మానించింది. వైస్ చైర్మన్ మర్రి రాజు, డైరెకర్లు వే ల్పూరి సత్యనారాయణరావు, బైకని సాగన్, బోయిని రాజు, ము ప్పిడి భాగ్య, అర్షం సమ్మయ్య, గుగులోతు కిషన్, ముసు గుల రమేష్, బియ్యాల కుమారస్వామి, గూడెపు రాజిరెడ్డి పాల్గొన్నారు



ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు

పట్టణ విస్తరణకు నివేదిక అందించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, సెప్టెంబరు 26: అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సిఫార్సుల మేరకు పట్టణ విస్తరణ కోసం గ్రామాల సమగ్ర నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. భూపాలపల్లి పట్టణ విస్తరణపై రెవెన్యూ, మునిసిపల్, సర్వేల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలెక్టర్ గురువారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణం నుండి 15 కిలోమీటర్ల దూరం వరకు ఉన్న గ్రామాలతో కూడిన మ్యాప్‌ను తయారుచేసి సమగ్ర నివేదిక అందించాలన్నారు. దీనిని ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజల అభిప్రాయసేకరణ చేపడతామని, మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ ఏడీ కుసుమకుమారి, ఆర్డీవో మంగిలాల్, మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించాలి

ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ప్రజలు అసంక్రమిత వ్యాధుల బారిన పడుతున్నారని కలెక్టర్ అన్నారు. అలాంటి వారు మానసికంగా కుంగిపోకుండా అవగాహన కల్పనకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఎంహెచ్‌వో మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవంలో కలెక్టర్ మాట్లాడారు. మానసికంగా సమస్యలకు గురయ్యే వ్యక్తులు 14416 నంబర్‌కు కాల్ చేస్తే మానసిక నిపుణులు ఉచితంగా అవగాహన కల్పిస్తారన్నారు. అసంక్రమిత వ్యాధులు ప్రధానంగా పొగాకు వినియోగం, మద్యం సేవనం, ఆహార లోపం, శారీరక శ్రమలేకపోవడం వంటి కారణాలతో సంభవిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు శ్రీదేవి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేశాలను రెచ్చగొడుతున్న మోదీ సర్కారు

సీపీఐ (ఎంఎల్)-లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా

కాకతీయఖని, సెప్టెంబరు 26: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మత విద్వేశాలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు యత్నిస్తోందని సీపీఐ(ఎంఎల్)-లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా విమర్శించారు. భూపాలపల్లి పట్టణంలోని బాతాలరాజ్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల్లో చీలిక తీసుకొస్తూ మతతత్వ రాజకీయాలను పెంచి పోషిస్తోందని దుయ్యబట్టారు. ప్రస్తుతం దేశ రాజకీయాలు ప్రమాదకర పరిస్థి తుల్లో ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ప్రభుత్వం గౌవరవిం చడంలేదన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు నరేష్, రవి, రాకేష్, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి ఏఐటీయూసీ

రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య

కాకతీయఖని, సెప్టెంబరు 26: కార్మిక పక్షపాతి ఏఐటీయూసీ అని, అధికారంలో ఎవరున్నా సమస్యలపై ప్రశ్నించేది ఒక్క తమ సంఘం మాత్రమేనని రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1వ గనిలో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఇతర సంఘాలు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంపై చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. పదేళ్లుగా టీబీజీకేఎస్ పైరవీలకే పరిమితమైందన్నారు. ప్రభుత్వం, యాజమాన్యంతో మాట్లాడి లాభాల వాటా పారదర్శకంగా ఇప్పించామన్నారు. సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తోందన్నారు. ఆయన వెంట నాయకులు కొరిమి రాజ్‌కుమార్, దోర్నాల తిరుపతి, సుధాకర్‌రెడ్డి, రామ్‌చందర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీతారామయ్య

టెన్నికాయిట్ జాతీయ పోటీలకు ఎంపిక

ములుగు కలెక్టరేట్, సెప్టెంబరు 26: జాతీయ స్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు మల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో తొమ్మిదో తరగతి విద్యార్థి డి.శమంత్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జి.అంకయ్య తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగిన 8వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబర్చిన శమంత్‌ను జాతీయ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 30 నుంచి అక్టోబరు 4వరకు జమ్మూకాశ్మీర్‌లో ఈ పోటీలు జరుగుతాయని వెల్లడించారు. శమంత్‌ను ప్రిన్సిపాల్‌తోపాటు పీడీ ఆర్.శ్రీధర్, పీఈటీ ప్రశాంత్, వైస్ ప్రిన్సిపాల్ వాసు దేవ్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రహీంపాషా, ఉపాధ్యాయలు అభినందించారు.



శమంత్

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గోవిందరావుపేట, సెప్టెంబరు 26: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య అన్నారు. మండలంలోని పస్రాలో గురువారం జరిగిన వైద్యశిబిరంలో ఆయన పాల్గొన్నారు. 52మందిని పరీక్షించగా ఐదుగురికి జ్వరం నిర్ధారణైంది. వారికి మలేరియా, డెంగీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం అభ్యుదయ కాలనీలోని ఇళ్ల పరిసరాలను పరిశీలించారు. 10ఇళ్ల ఆవరణలో దోమల లార్వాలు వృద్ధిచెందుతున్నట్లు గుర్తించారు. నిల్వ నీటిని పారబోయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు వ్యాప్తి చెందవని సూచించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అప్పయ్య పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి సుహాన, అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శాఖ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా'

కాటారం, సెప్టెంబరు 26: మండలంలోని పలు గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవామాసోత్సవ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీలు చేపట్టారు. ప్రతాపగిరిలో వైద్యశిబిరాలు నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ తిరుపతిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఆశా కార్యకర్త స్వరూప తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పోషకాహారం తీసుకోవాలి

ఏటూరునాగారం, సెప్టెంబరు 26: మహిళలు, బాలింతలు, గర్భిణులు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఏటూరునాగారం ఐసీడీఎస్ సీడీపీవో పి. ప్రేమలత అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో ప్రిన్సిపాల్ బి. రేణుక అధ్యక్షతన గురువారం జరిగిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో సీడీపీవో మాట్లాడారు. గర్భిణులు సరైన పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ కనీసా ఫాతిమా, డాక్టర్ డి. నవీన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సీహెచ్. వెంకటయ్య, డాక్టర్. పి. జ్యోతి, జీవవేణి, సుమలత, భావన తదితరులు పాల్గొన్నారు.

డీఈవో కార్యాలయంలో ల్యాప్‌టాప్‌ల చోరీ

ములుగు, సెప్టెంబరు 26: ములుగు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో రెండు ల్యాప్‌టాప్‌లు చోరీకి గురయ్యాయి. ఈవిషయాన్ని సంబంధిత అధికారులు గత 15రోజులుగా గోప్యంగా ఉంచారు. డీఈవో కార్యాలయంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్‌లకు డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ఐదు ల్యాప్‌టాప్‌లను మంజూరు చేసింది. ఆగస్టు నెలలో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన అధికారులు కార్యాలయంలో భద్రపరిచారు. అయితే ఈనెల 10న బాక్సులను తెరిచి చూడగా అందులో రెండు ల్యాప్‌టాప్‌లు కనిపించలేదు. ఈనేపథ్యంలో గురువారం జిల్లా కామన్ ఎగ్జామినేషన్ సెక్రటరీ సూర్యనారాయణ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల కార్యవర్గం ఎన్నిక

మంగపేట, సెప్టెంబరు 26: అక్రిడిటేడెట్ జర్నలిస్టుల మండల కార్యవర్గాన్ని మంగపేటలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మగడ్డ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఇప్పలపల్లి రమేష్, అక్కెపెల్లి రాజేష్, పల్లపు రమేష్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎర్రం స్వామి యాదవ్, కల్లెబోయిన శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, ఎమ్డీ. ఇసాక్, మార్త సాంబయ్య, మఠం రమేష్, నల్లూరి మాధవ శ్రీనివాసరావు, ఇప్పాల నరేష్, వడ్లకొండ వీరయ్య, ఎమ్డీ. రఫీ, అక్కెపెల్లి నరేష్, చింతల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ పెరుగుతున్న గోదావరి

మహదేవపూర్, సెప్టెంబరు 26 : మండలంలోని కాళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం మళ్లీ ఉధృతమైంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది వరద గురువారం పెరిగింది. ఇతర ఇతర ప్రాంతాల నుంచి గోదావరి నీటి రాకతో కాళేశ్వరం వద్ద ఉధృతి పెరిగింది.



WANTED

★ మా అపార్ట్‌మెంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్, సూపర్ వైజర్స్, వాచ్‌మెన్స్, స్వీపర్స్ స్త్రీ / పురుషులు కావలెను. సం॥ప్ర॥ 9491706517, 7382106287.

AJW-199322

WANTED

★ మా ఆఫీస్‌లో పని చేయుటకు Telecallers, Receptionist, Management, Marketing Supervisor Office Boy, స్త్రీ మరియు పురుషులు కావలెను. సం॥ప్ర॥ 9491710857, 7382323126

AJW-199322

WANTED

★ హన్మకొండలోని ప్రముఖ ఆఫీసులో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, బ్యాంకింగ్ కలెక్షన్ కోసం టీమ్ లీడర్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. సం॥ప్ర॥ 9502663442, 8897997634

AJW-199318

WANTED

★ వరంగల్ అండర్ బ్రిడ్జి దగ్గర ఉన్న పద్మశాలీ పరిణయ పరిచయవేదికలో వివాహములు కుదిరించే విషయములో సహకరించుట పనిచేయుటకు స్త్రీ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. Ph :9440170497

AJH-683

WANTED DRIVER

★ భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ రావాలెను. Phone Call Timings 10 a.m. to 6 p.m. Cell: 8498058893

AJW-5742

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-199320

బిజినెస్ ఆఫర్

★ నెట్‌వర్క్ లీడర్స్ మంచి అవకాశం. ఎలక్ట్రికల్ వెహికిల్స్ 2 వీలర్స్ బుకింగ్ చేస్తూ, టీమ్ వర్క్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. లోన్ సదుపాయం కలదు. 9959974159

AJM-12166

PLOT FOR SALE

★ వరంగల్ పట్టణములో నర్సంపేట్ రోడ్డు వైపున హనుమాన్ వేబ్రిడ్జి ప్రక్కన LRS కట్టిన 209 చ.గ.లు మామునూరు దగ్గర 298 చ.గ.లు LRS కట్టిన Open Plots అమ్మబడును . ఫోన్ : 8790447762

AJM-12163

FLAT FOR SALE

★ 861 Yards Madhunagar Road No. 3, Khashibugga, Warangal. Bank Finance Available Cell No. 9441157636

AJW-199029

HOUSE FOR SALE

★ ఖాజీపేట, దర్గా దగ్గర, యాదవ నగర్‌లో, గవర్నమెంట్ హై స్కూల్ ప్రక్కన ఇ.నెం.24-2-83, 4 రూములు గలది. ఉత్తరం రోడ్ ఫేసింగ్ గల ఇల్లు అమ్మబడును. సం॥ప్ర॥ 8332969529.

AJW-199196

HOUSE FOR SALE

★ కొత్తూరు లో 72 గజాలు 3 రేకుల రూంలు, ఇంటి నెంబరు, వల్ల గల ఇల్లు ఇదివరకే ఒక్క లక్ష లకు, మరియు 37 గజాలు కింద, పైన ఒకొక్క రూం కొత్తగా నిర్మించినది కేవలం 22 లక్షలకు అమ్మబడును. నో బ్రోకర్ సం॥ప్ర॥ 9182538110.

AJW-7618

CHANGE OF NAME

★ I, SADANABIONA SAROJANA (Old Name) H.No: 5-1-139/1, Bokkalagadda, Hanamkonda. Dist Pin 506001. T.S., Here by Declare that, I Have Changed my Name SADANABIONA SATHEMMA (New Name) for all purpose

AJW-5736

CHANGE OF NAME

★ I, AAYESHA BEGAM (Old Name) H.No: 2-7-838, Alipur, Subedari Hanamkonda. Dist Pin 506001. T.S. Here by Declare That. I Have Changed my Name AYESHA FATHIMA (New Name) for all purpose.

AJW-199220

CHANGE OF NAME

★ I, ALGAM SAILU S/o. LAXMAIAH (Old Name) Qualifications : S.S.C. Vill: Mahaboobpally, Pulluri Ramaiahpally (Mdl), Jayashankar Bhupalpally Dist. Shall Hence, Forth be Know as ALGAM.SAI KUMAR S/o. LAXMAIAH (New Name) for the purpose of correction of wrong entries Occured in School Records due to Perental Mistake

AJW-199356

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

ములుగు కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, సెప్టెంబరు 26: విద్యార్థులు పాఠశాల దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని ఆదిశగా చదువులు కొనసాగించాలని కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ములుగు మండలం మల్లంపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో చెస్, క్యారమ్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు.

అంగళ్లలో సౌకర్యాల కల్పన

మల్లంపల్లి, జంగాలపల్లి అంగళ్లలో వ్యాపారులకు సౌకర్యాలను కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అంగడి ప్రాంతాలను పరిశీలించిన ఆయన వ్యాపారాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అదనంగా షెడ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. అంగడి స్థలాల చుట్టూ కందకం తవ్వించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, హెచ్ఎం తిరుపతి, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో రాజు, ఎస్‌బీఎం జిల్లా కోఆర్డినేటర్ మైమున్నీసా, పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

యువజనోత్సవాలను విజయవంతం చేయాలి

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28న యువజనోత్సవాలను విజయవంతంగా జరపాలని కలెక్టర్ దివాకర అధికారులకు సూచించారు. జిల్లా కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష జరిపారు. కల్చరల్, ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించాలన్నారు.

నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

కృష్ణకాలనీ (భూపాలపల్లి), సెప్టెంబరు 26: నేరాల నియంత్రణకు పోలీసు సిబ్బంది పటిష్ఠ చర్యలు చేపట్టా లని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీసు శాఖ జిల్లా కార్యాల యంలో ఆయన గురువారం నేర సమీక్ష నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా నమోదైన కేసులు, దర్యాప్తు జరిగిన విధానం, చార్జీషీటు దాఖలు, కోర్టులో కేసులు ఏ దశలో ఉన్నాయనే అంశాలపై చర్చించారు. పోలీసు అధికారులు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలన్నారు. సమాజంలో పదేపదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు ప్రజలను మోసం చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా పెట్టాలన్నారు. ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఓఎస్డీ బోనాల కిషన్, భూపాలపల్లి కాటారం, వర్టికల్ డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ

ఎంఆర్‌సీలో పెచ్చులూడి పడిన స్లాబ్

కాటారం, సెప్టెంబరు 26: మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో గురు వారం స్లాబ్ పెచ్చులూడి పడ్డాయి. కార్యాలయ సిబ్బంది స్టోర్ రూం తలుపు తీసి గది లోపలికి వెళ్తుండగా ఒక్కసారిగా పైకప్పు పెచ్చులూడి పడటంతో వెనక్కి గెంతడంతో ప్రమాదం తప్పింది. 20ఏళ్లకు పూర్వం గోడలపై స్లాబ్ వేసి నిర్మించిన ఎంఆర్‌సీ భవనం తరుచూ వానలకు కురుస్తోంది. దీంతో గోడలు, స్లాబ్ నీటితో నాని పగుళ్ల తేలడం, పెచ్చులూడటం జరుగుతున్నట్లు తెలుస్తోంది. వర్షంతో స్లాబ్ లీకేజీ అవుతూ గదంతా నీరు చేరుతోంది.

బండారుపల్లి రోడ్డు విస్తరణకు మార్కింగ్

ములుగు, సెప్టెంబరు 26: ములుగు పట్టణ సుందరీకరణలో భాగంగా బండారుపల్లి జంక్షన్ నుంచి జీవంతరావుపల్లి క్రాస్‌రోడ్డు వరకు నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ కోసం చర్యలు ముమ్మరమయ్యాయి. ఆర్అండ్‌బీ ఏఈ రాకేష్, ఆర్ఐ విజేందర్, పంచాయతీ కార్యదర్శి రఘు ఆధ్వర్యంలో గురువారం కొలతలు వేశారు. రోడ్డును 90ఫీట్లకు విస్తరిస్తున్న నేపథ్యంలో మార్కింగ్ చేశారు. రోడ్డు వెడెల్పు పనుల్లో కొన్ని నిర్మాణాలు, చిరువ్యాపారులు ఏర్పా టు చేసుకున్న షెడ్లను తొలగించాల్సి వస్తోంది. ఈ క్రమంలో మార్కింగ్ వేసిన అధికారులు యజమానులకు నోటీసుల జారీ చేశారు. దసరా తర్వాత పనులు ప్రారంభమయ్యే అవకాశాలు న్నా యని ఏఈ రాకేష్ తెలిపారు. బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీ నిర్మాణంకోసం ప్రభుత్వం రూ.6కోట్లను విడుదల చేయ గా ఈనెల 12న మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. కాగా, ఏరియా ఆస్పత్రి కూడలి నుంచి తోపుకుంట వరకు కిలోమీటర్ రోడ్డు వెడల్పు పనులు కూడా త్వరలో చేపట్టనున్నట్లు ఏఈ తెలి పారు. ప్రస్తుతమున్న రోడ్డును 60ఫీట్లకు విస్తరించి డ్రెయినేజీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కిలోమీటర్ పొడవు పనుల కోసం రూ.5కోట్లతో ప్రతిపాదనలు పంపగా అనుమతి లభించాల్సి ఉందన్నారు.

ఎంఈవోలుగా నోడల్ అధికారులు

కాటారం, సెప్టెంబరు 26: కాటారం డివిజన్‌లో ఐదు మండలాల్లో ఎంఈవోలుగా ఆయా మండలాల నోడల్ అధికారులు నియమితులయ్యారు. గతంలో ఐదు మండలాలకు ఒక్కరే ఇన్‌చార్జి ఎంఈవో ఉండగా ప్రభుత్వం ప్రతి మండలానికీ ఫుల్ అడిషనల్ చార్జితో ఎంఈవోలను విద్యాశాఖ అధికారులు నియమించారు. ఐదు మండలాల పరిధిలోని జడ్పీహెచ్ పాఠశాలల్లో గెజిటెడ్ హెచ్ఎంలుగా విధులు నిర్వర్తిస్తున్న వారిని ఎంఈవోలుగా నియమించినట్లు తెలిపారు. కాటారం మండలానికి ఎంఈవోగా దేవరాంపల్లి జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెచ్ఎం ఇంజంపల్లి శ్రీదేవి, మల్హర్ మండలానికి రుద్రారం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జి.లక్ష్మణ్‌బాబు, మహదేవపూర్ మండలానికి బొమ్మాపూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం డి.శంకరయ్య, మహాముత్తారం మండలానికి ములుగుపల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పి.సంజీవరెడ్డి, పలిమెల మండల విద్యాధికారిగా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కె.వెంకట్రాజంను నియమించారు.

వెంకటాపూర్ ఎంఈవోగా ప్రభాకర్

వెంకటాపూర్(రామప్ప), సెప్టెంబరు 26: మండల విద్యాశాఖ అధికారిగా తాళ్లపల్లి ప్రభాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజయ్య, బాబురావు, విష్ణు, సర్వర్, వీరేందర్, రాధిక, రవీందర్, సలేంద్రం, రమేష్, మహేష్, అనిల్, రాజిరెడ్డి, ఏడుకొండలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కర్ణాకర్, స్వాతి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.


సేఫ్టీ కిట్స్ క్రమంతప్పకుండా పంపిణీ చేయాలి

మల్హర్, సెప్టెంబరు 26 : గ్రామ పంచాయతీల్లోని పారిశుధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ప్రతి నెలా సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని డీపీవో వీరభద్రయ్య అన్నారు. మండల కేంద్రమైన తాడిచర్లలో ఆయన గురువారం పర్యటించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామ్‌సుందర్, కార్యదర్శి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మా భూమి మాక్కావాలె..

కలెక్టరేట్ ఎదుట దంపతుల నిరసన

భూపాలపల్లి కలెక్టరేట్, సెప్టెంబరు 26: మూడు దశాబ్దాలుగా తాము సాగు చేసుకుంటున్న భూమిని తమకు దక్కకుండా అధికారులు వ్యవహరిస్తున్నా రని ఆరోపిస్తూ మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన దంపతులు చీర్ల లక్ష్మి, పోచిరెడ్డి కలెక్టరేట్ ఎదుట గురువారం నిరసనకు దిగారు. ప్రధాన గేటు ఎదుట ఫ్లకార్డులు పట్టుకొని బైఠాయించారు. మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ శివారు సర్వేనెం 98/బీలోని 2.04 ఎకరాల భూమిలో 1998 నుంచి వ్యవసాయం చేసుకుంటు న్నామన్నారు. అదే గ్రామానికి చెందిన ఓ మహిళ పేరు మీద ఆ భూమిని బదలాయించడానికి కొంతకాలం క్రితం అప్పటి అదనపు కలెక్టర్ నివేదిక ఇచ్చారన్నారు. దీంతో ఆ భూమిలో తాము వ్యవసాయం చేసుకోకుండా స్థానిక ఎస్సై ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న దంపతులు